హైదరాబాద్ వార్త

# ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియా

**దశాబ్ద కాలంగా సోషల్ మీడియాలకు పెరిగిన డిమాండ్ ■ ఇన్‌ఫ్లూయేన్సర్‌కు రాజకీయ పార్టీల ప్రాధాన్యం**

**అభ్యర్థులు ఇప్పటి వరకు ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించింది. ఎంత అభివృద్ధి జరిపింది. సోషల్ మీడియా ద్వారా ఓటర్లకు ప్రత్యేకంగా పంపడం, ఓటర్లు ఏం కోరుకుంటున్నారో అభ్యర్థుల ద్వారా హామీలు ఇప్పించడం వరకు సోషల్ మీడియా కీలకంగా మారింది. అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ఒక్కో ఓటర్‌కు విడమర్చి చెప్పడం ఎన్నికల సమయంలో సమయం సరిపోని కారణంగా తక్కువ సమయంలో ఎక్కువ ఓటర్లను ప్రభావితం చేసేలా సోషల్ మీడియా ఉపయోగపడడంతో వాటికి డిమాండ్ ఏర్పడింది. దేశ ప్రధాని నరేంద్రమోడి, రాహుల్‌గాంధీ లాంటి వారు కూడా సోషల్ మీడియా ద్వారా అనేక విధాలుగా ప్రచారం జరుపుకునే స్థాయికి సోషల్ మీడియా ఎదిగింది.**



హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించడానికి ఆయా పార్టీల అభ్యర్థులు విపరీత ప్రచారం జరుపుతుంటారు. ఇంటింటికి వెళ్లి వ్యక్తిగతంగా కలిసి ఓట్లు అభ్యర్థిస్తుంటారు. అభ్యర్థుల తరుపున అభిమానులు, నేతలు, కార్యకర్తలు బ్యానర్లు, ఫ్లెక్సీలు, బంటింగ్ లాంటివి ఏర్పాటు చేసి ఆర్భాటం చేస్తుంటారు. ఇలాంటివి చేయడం వల్ల చిన్నపాటి నేతలు, కార్యకర్తలు అభ్యర్థుల దృష్టిలో పడాలనేది వారి తపన. ఎన్నికల సమయంలో వాటి అవసరం కూడా అభ్యర్థులకు అవసరమే. కాని ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడంతా సోషల్ మీడియాదే అగ్రస్థానం. ఒకప్పటిలా గోడలపై రాతలు, ఫ్లెక్సీలు, బ్యానర్‌లు లాంటివి ఇప్పుడు అక్కడక్కడా మాత్రమే కనిపిస్తున్నాయి. ఇప్పుడు ఎన్నికల ప్రచారం అంతా సోషల్ మీడియా ద్వారానే కొనసాగుతోంది. ముఖ్యంగా వాట్సప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్స్‌స్టా, రీల్స్, షార్ట్స్ లాంటివి అందుబాటులోకి వచ్చాక నేతల ప్రచారం అంతా సోషల్ మిడియా ద్వారానే కొనసాగుతోంది. పదేళ్ల కిందటి వరకు గోడలపై రాతలు, ఇంటింటికి వెళ్లి ప్రతివ్యక్తిని ప్రత్యక్షంగా కలిసి ఓట్లు అర్థించడం ఇప్పుడు చిన్నచిన్న గ్రామాలలో తప్పితే మరెక్కడా కనిపించవు. సోషల్ మిడియా ద్వారా ఎన్నికల ప్రచారం జరుపుడం వల్ల విపరీత ప్రచారానికి ఆస్కారం ఏర్పడుతోంది. సమయం కలిసి రావడం వల్ల అభ్యర్థులకు కూడా శ్రమ తగ్గినట్లవుతోంది.

**చేతి వేళ్లపై ఎన్నికల ప్రచారం..** ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే హంగూ, ఆర్భాటం ఉండేవి. కాని మారుతున్న కాలానుగుణంగా ఎన్నికల ప్రచారం కూడా కాళ్లరిగేలా తిరిగే రోజులుపోయి కేవలం వెళ్లతో ప్రచారం మొదలైంది. సోషల్ మీడియా అంతలా ప్రాధాన్యతను సంతరించుకుంది. దేశంలో దాదాపు 140కోట్ల జనాభా ఉంటే అందులో దాదాపు వంద కోట్లకు పైగానే స్మార్ట్ ఫోన్‌లు వినియోగిస్తున్నారు. స్మార్ట్ ఫోన్‌లు వినియోగిస్తున్న వారిలో దాదాపు 40 కోట్ల మంది సోషల్ మీడియాలో ఆక్టివ్‌గా ఉంటున్నారు. ఫేస్‌బుక్, వాట్సప్, ఎక్స్, ఇన్స్‌స్టా టాంటి వాటిలో అంటిపెట్టుకోని ఉంటున్నారు. ఇదిలా ఉంటే దేశ నేతలు, రాష్ట్ర నేతలు కూడా సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారంలో ఉంటున్నారు. సందేశాలు, ఇవ్వడానికి, వ్యక్తిగత అభిప్రాయాలు పంచుకోడానికి ఎక్స్ లాంటి వాటిని వినియోగించుకుంటున్నారు. నరేంద్రమోడీ, రాహుల్‌గాంధీ లాంటి వారుకూడా సోషల్ మీడియాను ఎక్కువగా వినియోగిస్తున్నారు. చిన్నస్థాయి నేతల నుండి దేశస్థాయి నేతలకు ప్రత్యేకంగా సోషల్ మీడియా ద్వారా ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. కులాలు, మతాలు, సంఘాలు, యూనియన్‌లు ఇలా ప్రతిదానికి సోషల్ మీడియా వేధికగా మారిపోయింది.

**ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియా..**

దాదాపు పది సంవత్సరాలుగా ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియాలను ఎన్నికల ప్రచారంలో వినిగిస్తు న్నారు. ఇందుకోసం ఇన్‌ఫ్లూయేన్సర్‌లను ఉపయో గించుకుంటున్నారు. ఈ ఇన్‌ఫ్లూయేన్సర్‌లకు ఓటర్లలను ఆకర్షించగల నైపుణ్యం ఉంటుంది. ఓటర్లను ఆకర్షించడానికి వీళ్ల చిన్నచిన్న వీడియోలు, రీల్స్, షార్ట్స్‌తో ఆకట్టుకుంటారు. ఆయా పార్టీలు వీరిని ప్రచాకర్తలుగా నియమిం చుకుంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఆక్టివ్‌గా ఉండే వారిని సభ్యులుగా తీసుకొని వారిచే ప్రచారం నిర్వహిస్తారు. వీరిని గ్రేడ్‌లుగా విభజించి వారికి తగిన ప్రాధాన్యతనిస్తున్నారు. ఇన్‌ఫ్లూయేన్సర్‌కు పది లక్షలకు పైడా ఫాలోవర్స్ ఉంటే వారిని మెగా ఇన్‌ఫ్లూయేన్సర్స్‌గా, లక్ష ఉంటే మైక్రొఇన్‌ఫ్లూ యేన్సర్‌లు పిలు చుకుంటారు. వీరి సేవలు పొందినందుకు పారితోషికం చెల్లించుకుంటారు. ఇలంటి పరిస్థితిలో ఎన్నికల సమయంలో ఇన్‌ఫ్లూయేన్సర్‌కు డిమాండ్ పెరిగింది. వారు కోరినంత పారితోషికం ఇందజేసి వారి సేవలను వినియోగించుకుంటన్నారు. ఎన్నికలకు ముందు ఇన్‌ఫ్లూయేన్సర్ కొందరు ఓటర్లను కలిసి వారి అభిప్రాయాలను సేకరించి, వాటికి అనుగుణంగా అభ్యర్థులు ప్రచార సరళి మార్చుకోడానికి సహకరిస్తుంటారు.

# నగరంలో ఐపిఎల్ సందడి

**ముస్తాబైన ఉప్పల్ రాజీవ్‌గాంధీ క్రికెట్ స్టేడియం**

**నేడు సన్‌రైజర్స్ హైదరాబాద్ - ముంబాయి ఇండియన్స్ జట్ల మధ్య మ్యాచ్**

**సాయంత్రం 7.30లకు ప్రారంభం.. ప్రత్యేక బస్సులు నడపనున్న అర్టీసీ**

**భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన రాచకొండ పోలీసులు**



హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త: నగంలోని ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఐపిఎల్ మ్యాచ్‌లకోసం ముస్తాబైంది. నేటి సాయంత్రం హైదరాబాద్ -ముంబైజట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈమ్యాచ్‌కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటిమ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడినప్పటికీ.. రెండోమ్యాచ్‌ను హోమ్‌గ్రౌండ్‌లో సత్తా చాటేందుకు సిద్దమైంది. ఇప్పటికే ఇరుజట్ల అటగాళ్లు హైదరాబాద్‌కు చేరుకుని ప్రాక్టీస్‌ను ముమ్మరం చేశారు. ముఖ్యంగా ముంబై ఇండియన్స్ జట్టుతో మ్యాచ్ కానుండటంతో హైదరాబాద్ మొత్తం దద్దరిల్లనుంది. దీంతో ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ఆరెంజ్ ఆర్మీ కోలాహలం కనిపించనుంది. ఈమ్యాచ్‌కోసం ఆర్టీసి ప్రత్యేక బస్సులను ప్రకటించగా మెట్రోసైతం రాత్రి వరకు ప్రత్యేక సర్వీసులను అందించనున్నట్లు తెలిపింది.

**60 ప్రత్యేక బస్సులు ప్రకటించిన ఆర్టీసీ..** క్రికెట్ అభిమానులకు ఆర్టీసి గుడ్‌న్యూస్ చెప్పింది. ఉప్పల్‌క్రికెట్ స్టేడియంలో జరిగే సన్‌రైజర్స్ హైదరాబాద్ -ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌కు ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేసింది. అభిమానుల సౌకర్యార్థం జంటనగరాల్లో వివిధ ప్రాంతాలనుంచి ఉప్పల్ స్టేడియానికి 60 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు టిఎస్‌ఆర్టీసి ఎండీ సజ్జనార్ వెల్లడించారు. ఇవి బుధవారం సాయంత్రం 6గంటలకు నిర్దేశిత ప్రాంతాల్లో ప్రారంభమై.. మ్యాచ్ ముగిసిన అనంతరం తిరిగి 11.30గంటలకు స్టేడియం నుంచి బయల్దేరుతాయని తెలిపారు. ఈప్రత్యేక సౌకర్యాన్ని క్రికెట్ అభిమానులు విఇనయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**హైదరాబాద్‌లో 7 మ్యాచ్‌లు..** ఐపిఎల్ 2024 సీజన్ 17కు సంబంధించిన మొదటివిడత షెడ్యూల్ కేవలం 21మ్యాచ్‌లకు మాత్రమే ప్రకటించిన బిసిసిఐ సోమవారం సాయంత్రం పూర్తిషెడ్యూల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లో మొత్తం 7మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. మార్చి 27న హైదరాబాద్-ముంబై ఇండియన్స్, ఏప్రిల్ 5న హైదరాబాద్ -చెన్నై, ఏప్రిల్ 25న హైదరాబాద్ -బెంగళూర్, మే2న హైదరాబాద్ - రాజస్థాన్, మే8న హైదరాబాద్ - లక్నో, మే 16న హైదరాబాద్ - గుజరాత్, మే 19న హైదరాబాద్- పంజాబ్ జట్ల మధ్య జరనున్నాయి. ఈమొత్తం మ్యాచ్‌లలో 6 రాత్రి 7.30గంటలకు ప్రారంభం కానుండగా.. పంజాబ్‌తో జరిగే మ్యాచ్ మధ్యాహ్నం 3.30కి జరగనుంది.

**2500 మంది పోలీసులతో భారీ బందోబస్తు..** ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్‌కోసం 2500మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాచకొండ సిపి తరుణ్‌జోషి తెలిపారు. స్టేడియం వద్ద 360 సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. మ్యాచ్‌కు వచ్చే అభిమానులు ల్యాప్‌టాప్‌లు, వాటర్‌బాటిల్స్, బ్యానర్స్, లైటర్స్, సిగరేట్స్, బైనాక్యులర్స్ లాంటి వస్తువులు తీసుకురావద్దని సూచించారు. అలాగే మ్యాచ్‌కు 3గంటల ముందునుంచి ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతిస్తామని స్టేడియం పరిసర ప్రాంతాల్లో షీటీమ్ నిఘా ఉంటుందన్నారు. అలాగే నాలుగు అంబులెన్స్, మెడికల్ టీమ్స్, ఫైర్ ఇంజన్లు సిదనదంగా ఉంచుతామని తెలిపారు.టికెట్ కొనుగోలు చేసివారికోసం పార్కింగ్ సౌకర్యం కల్పించామని స్టేడియం వద్ద బ్లాక్‌టికెట్లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు

**జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్**



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రోనాల్డ్‌రోస్, అక్కినినేని అమల

హైదరాబాద్, మార్చి 26,ప్రభాతవార్త: నగరంలోని వీడికుక్కల బెడదనుంచి ప్రజలు సురక్షితంగా ఉండేలా జిహెచ్‌ఎంసి పటిష్టమైన చర్యలు చేపట్టిందని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు. మంగళవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాయలంలోని తన ఛాంబర్‌లో అడిషనల్ కమిషనర్ రవికిరణ్, వెటర్నరీ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశమ య్యారు. ఈసందర్భంగా వీడి కుక్కల బెడద, కుక్కకాటు నివారణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ.. వీధికుక్కల ప్రమాదాల బారిన పడకుండా ప్రజలకు రక్షణ కల్పించడానికి వెటర్నరీ శాఖ వీదికుక్కలకు స్టెరిలైజేషన్, యాంటీ బర్త్ కంట్రోల్ (ఏబిసి) చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కుక్కలకు రెగ్యూలర్‌గా వ్యాక్సిన్ వేయాలని వెటర్నరీ అధికారులకు సూచించారు. కుక్కల దాడులు ఏవిధంగా జరుగుతాయి ఎందుకు జరుగుతాయి అన్న దానిపై అధ్యయనం చేయాలన్నారు. కుక్కకాటుకు గురికాకుండా ప్రజలకు అప్రమత్తంగా ఉండేందుకు వివిధ ప్రచార మాధ్యమూల ద్వారా విస్రత ప్రచారం కల్పించాలని సూచించారు. మటన్, చికెన్ షాపుల నుంచి వచ్చే వ్యర్థాలను ఖాళీ స్థలాల్లో వేయకుండా చూడాలని ఆయా చెత్తను ప్రతిరోజు రాత్రి వేళ ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కుక్కల బెడద నివారణకు కమ్యూనిటీ ప్రజల నుంచి సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెంపుడు కుక్కలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, వాటికి వ్యాక్సిన్ వేయించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వెటర్నరీ ఛీఫ్ డా.అబ్దుల్ వకీల్, బ్లూక్రాస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అక్కినేని అమల, కుమారి, పీపుల్స్ ఫర్ యానిమల్స్ ప్రతినిధి వి.వాసంతి, కమాండో కమాండో కెన్నల్స్ ఫిలిబిట్ యానిమల్ ఎయిడ్ సొసైటీ ప్రతినిధి అర్చన నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడికి యత్నించిన నిందితుడికి ఐదేళ్ల జైలు

కంటోన్మెంట్, మార్చి 26 ప్రభాతవార్తః మైనర్ లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడికి నాంపల్లి 12వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్డు 5ఏళ్ల జైలుశిక్ష విధించింది. గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు వెల్లడించారు. 2021 మే 5న 16 సంవత్సరాల మైర్ బాలిక రెజిమెంటల్ బజార్‌లో ఉండే ఓ మ్యాట్రిమోనీలో **మిగతా సిటీ 3వ పేజీలో**

## కసిగా పని చేద్దాం.. కాసానిని గెలిపించుకుందాం

**కెసిఆర్ నిషానా లేకుండా చేయడం ఎవరి తరం కాదు**

**రాజకీయ గేట్లు కాదు.. ప్రాజెక్టుల గేట్లు ఎత్తండి**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**దమ్ముంటే రైతుబంధు, భీమా, కళ్యాణలక్ష్మీలను రద్దు చేయండి**



నార్సింగిలో ఏర్పాటు చేసిన రాజేంద్రనగర్ నియోజవర్గం బిఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితారెడ్డి

నార్సింగి, మార్చి 26 ప్రభాతవార్త : తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ నిషానా లేకుండా చేయడం ఎవరి తరం కాదని మాజీ మంత్రి పి.సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నార్సింగిలో ఎంపి ఎన్నికల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంను ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబితారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ పేరు ఎన్నాళ్లుంటే అన్నాళ్లు కేసీఆర్ పేరుంటుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కేసీఆర్ అమలు చేసిన రైతుబంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ పతకాలు ఎత్తేసి చూపించాలన్నారు. తెలంగాణను లేకుండా చేస్తేనే కేసీఆర్ నిషానా లేకుండా అవుతుందని, అలా చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను విమర్శించడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కాలం వెల్లదీస్తున్నారని, ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. 100.రోజులు పూర్తయినా 6.గ్యారెంటీలు, హామీలను నెరవ ర్చడంలో కాంగ్రెస్ చతికిల పడిందన్నారు. కరెంటు కోతలు, సాగు,తాగునీటి సరఫరా లేక రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అల్లాడుతున్నా సర్కారులోని పెద్దలు పట్టించుకోవడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పదేపదే రాజకీయంగా గేట్లు ఎత్తామని పేర్కొంటున్నారని, ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు కావాల్సింది రాజకీయ గేట్లు ఎత్తడం కాదని, ప్రాజెక్టుల గేట్లు ఎత్తడం కావాలని, ముందు దానిపై దృష్టి సారించాలని హితవు పలికారు. బిఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం కలిసికట్టుగా, కసిగా పని చేసి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దామని పిలుపునిచ్చారు. అనంతరం బిఆర్ఎస్ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ 3.నెలల కాలంలోనే కాంగ్రెస్ అసలు రంగు రాష్ట్ర ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. మహిళలు, వృద్దులు, నిరుద్యోగులు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్‌ను చీదరించుకుంటున్నారని, బిఆర్ఎస్‌కే ఓట్లు వేసేందుకు **మిగతా సిటీ 3వ పేజీలో**

# సికింద్రాబాద్ లోక్‌సభ నియోజవర్గం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

**కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటన**



బస్తీవాసులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త: సికింద్రబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి త్వరలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. తాను అంబర్‌పేట బిడ్డనని, సికింద్రాబాద్‌కు ఎంపిగా కాక ముందు మూడు సార్లు అంబర్‌పేట ప్రజలు తనని ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన గుర్తు చేశారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని కొన్ని బస్తీలను ఆయన పర్యటించారు. ఇందులో భాగంగా మంగళవారం సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోని పలు బస్తీలలో పర్యటించారు. అలాగే నల్లకుంట డివిజన్‌లోని సత్యానగర్, రత్నానగర్ తదితర బస్తీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలను తనను వారి కుటుంబ సభ్యులుగా అప్యాయంతో పలకరిస్తున్నారని, తనకు అండగా ఉంటామని సికింద్రబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు హామీ ఇస్తున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం పట్ల అభిమానంతో ప్రజలు ఉన్నారని మోదీ నాయకత్వంలోనే మన దేశం, పిల్లల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారని స్పష్టం చేశారు. భారీ మేజారిటితో మోదీ 3వ సారి ప్రధాన మంత్రి కాబోతున్నారని బిజెపికి 2019లో 302 సీట్లు వస్తే ప్రస్తుతం ఆర్టికల్ 370 రద్దుతోపాటు ఆనేక సంస్కరణలు చేయడంతో ప్రజలు 370 సీట్లు కట్టబెట్టబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీఎ కూటమికి 400 సీట్లు రావడం ఖాయమని, దేశంలో ఎవరు ప్రధాన మంత్రి అవుతారో నిర్ణయించే ఎన్నికలు కావు... ప్రజలు నరేంద్ర మోదీని మూడవ సారి ప్రధాన మంత్రి కావాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. బిజెపికి సీట్లు ఎన్ని పెరుగుతాయనే ప్రజల్లో చర్చ జరుగుతున్నదని, కులాలు, మతాలకు అతీతంగా ప్రజలు నరేంద్రమోదీ నాయకత్వ ప్రభుత్వం మళ్ళీ రావాలని ఎదురు చూస్తున్నారని జి.కిషన్‌రెడ్డి చెప్పారు. అన్ని బస్తీలలో ప్రజలు సాదారంగా స్వాగతం పలికారు. మహిళలు, కాలనీ పెద్దలు, పుర ప్రముఖులు కిషన్‌రెడ్డిని అక్కున చేర్చుకున్నారు. ఆయన అందరిని పలకరిస్తూ అప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అనంతరం వివిధ సంక్షేమ సంఘాల అసోసియేషన్ సభ్యులతో సరదాగా ముచ్చటించారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

పేట్ బషీరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త: అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం పినాటి వెంకట శివాజీ (38)కి 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారలు. ఏడు సంవత్సరాలుగా ఎంఎన్‌రెడ్డి నగర్ ఫేస్ 2లో నివాసం ఉంటున్నారు. కరోనా సమయంలో సరిగ్గా పనులు దొరకక అప్పులు చేశారు. సోమవారం రాత్రి కుమారులు నిద్రించగా, భార్యభర్తలు రాత్రి సమయంలో ఇంటి ఆరు బయట కూర్చున్నారు. కొద్దిసేపటి తరువాత వెంకట శివాజీ అప్పుల బాధతో మనస్థాపం చెంది ఇంటిలోపలికి వెళ్ళి లోపలి నుంచి గడియపెట్టి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. భార్య గమనించి ఎంత అరిచినా డోర్ ఓపెన్ చేయకపోవడంతో చుట్టపక్కలవారి సహాయంతో డోర్ పగులగొట్టి లోపలికి వెళ్లి కిందికి దించేసరికి వెంకట శివాజీ మృతి చెందాడు. ఈ మేరకు పేట్ బసీరాబాద్ పోలీసలు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పనిలో నిర్లక్ష్యాన్ని అడిగినందుకు యజమానిని చంపాడు

**పారిశ్రామికవాడలోని సుభాష్‌నగర్‌లో దారుణం**



హత్యకాబడిన యజమాని జైలర్ సింగ్

కుత్బుల్లాపూర్, మార్చి 26 ప్రభాతవార్త: క్షణికావేశం ఓ యజమాని హత్యకు గురైన సంఘటన జీడిమెట్ల పారిశ్రామికవాడలోని సుభాష్‌నగర్‌లో చోటుచేసుకుంది. పనిలో నిర్లక్ష్యం చేస్తున్నావని మందలించడంతో వాగ్వివాదం మొదలై కార్మికుడికి, యజమానికి మధ్య జరిగిన ఘర్షన చివరికి యజమానిని కార్మికుడు హత్యచేసిన సంఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. పోలీసుల కథనం ప్రకారం జీడిమెట్ల పరిశ్రామికవాడలోని సుభాష్‌నగర్‌లో నివసించే జైలర్‌సింగ్(22)వద్ద సెంట్రింగ్ పనిచేసే సమీద్ ఇటీవల తాండూర్‌లో ఒక షెడ్డు నిర్మాణ పనుల కాంట్రాక్టు తీసుకుని పనులు నిర్వహిస్తున్నాడు. అయితే పనులు ఆలస్యం కావడంతో అసహనానికి గురైన జైలర్‌సింగ్ కార్మికుడు సమీర్‌పై అసహనాన్ని ప్రదర్శించాడు. దీనితో తీవ్ర కోపానికిగురైన సమీర్ యజమానిని విచక్షణారహితంగా దాడిచేశాడు. తీవ్రగాయాలకు గురైన జైలర్‌సింగ్ అక్కడికి అక్కడే మృతిచెందాడు. తనయజమాని మృతిచెందినట్లు గుర్తించిన సమీర్ అక్కడినుండి పారిపోయాడు. స్థానికుల సమాచారంమేరకు జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు

**పదుల సంఖ్యలో వెలుస్తున్న నిర్మాణాలు**

**కార్పొరేటర్ భర్త కనుసన్నల్లోనే కబ్జాలు**

**ఫిర్యాదులు ఉన్నా స్పందించని రెవెన్యూ యంత్రాంగం**

నిజాంపేట, మార్చి 26 ప్రభాతవార్త: నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఓ కార్పొరేటర్ భర్త అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు శ్రీకారం చుట్టారు. పట్టపగలే నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలకు పాల్పడుతున్నారు. బతుకుదెరువు కోసం వచ్చిన వలసవాదులను అడ్డుపెట్టుకొని ఆయన చేస్తున్న కబ్జాలకు అంతు లేకుండా పోయింది. ఈవిషయమై రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందిన స్పందించకుండా మిన్నకుంటున్నారు. విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు పాల్పడుతుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారగణం చడిచప్పుడు లేకుండా వ్యవహరించడంతో కార్పొరేటర్ భర్తతో అధికారులు కుమ్మక్కై కబ్జాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండలం, నిజాంపేట పరిధి సర్వేనంబర్ 346 లో 6ఎకరాల30గుంటల ప్రభుత్వ స్థలం ఉంది. నిజాంపేట నుండి సాయినగర్ మీదుగా గండిమైసమ్మ-మియాపూర్ ప్రధాన రహదారికి అణుసందానం చేస్తూ వెసిన లింకు రోడ్డు పక్కనే ఈప్రభుత్వ స్థలం ఉండడం, అక్కడే డబుల్ బెడ్‌రూమ్‌లు సైతం నిర్మాణం జరగడంతో సదరు ప్రభుత్వ స్థలంపై కార్పొరేటర్ భర్త కన్నుపడింది. ఆయన అనుకున్నదే తడువుగా ఆక్రమణలు మొదలుపెట్టారు. అధికారగణం సైతం మౌనం వహించడంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానికులు ఎవరైనా ప్రశ్నిస్తే బతుకుదెరువు కోసం వచ్చిన పేదలు ఉండడానికి గూడు ఏర్పాటు చేసుకున్నారుంటూ బొంకుతూ కబ్జాల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పదుల సంఖ్య లో నిర్మాణాలు చేపట్టిన ఆయన వాటికి గులాబీ రంగును వేయడం ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఆక్రమించి చేపట్టిన స్థలాలను 60,80గజాల ప్లాట్లుగా మార్చి ఒక్కో ప్లాటును లక్షల రూపాయలకు విక్రయిస్తూ అక్రమంగా కోట్ల రూపాయలు దండుకోవడంలో నిమగ్నమైయ్యారు.

**ఫిర్యాదులు ఉన్నా చర్యలు సున్నా..** సర్వేనంబర్ 346లోని ప్రభుత్వ స్థలంలో కొంతకాలంగా వెలుస్తున్న ఆక్రమణలపై రెవిన్యూ అధికారులు ఉదాసీన వైఖరిని అవలంభించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలంలో పట్టపగలు నిర్మాణాలు చేపడుతూ ఆక్రమణలకు పాల్పడుతున్న ఎటువంటి చర్యలు లేవు.

**మిగతా సిటీ 3వ పేజీలో**

## భర్తకు తెలియకుండా భార్య అప్పు చేసిందని కత్తితో దాడి

**గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భార్య**

జవహర్‌నగర్ మార్చి 26 ప్రభాతవార్త: భర్తకు తెలియకుండా భార్య అప్పు చేసిన తగాదాలో భార్యపై కత్తితో దాడి చేసిన సంఘటన జవహర్‌నగర్ పోలిస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు ప్రాంతానికి చెందిన పెద్దబ్బాయి తన భార్య ఇందిరతో కలసి ఆరు సంవత్సరాల క్రితం జీవనోపాధి కొరకు జవహర్ నగర్‌కు వచ్చారు. ఈ క్రమంలో పెద్దబ్బాయి లారీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, భార్య ఇందిర బాలాజీనగర్‌లో చికెన్ **మిగతా సిటీ 3వ పేజీలో**



## ప్రభుత్వ సిటీ కళాశాలలో వైభవంగా హోలీ వేడుకలు

చార్మినార్,మార్చి 26 ప్రభాతవార్త : అఖిల భారత విద్యార్థి పరిషత్ కోఠి జిల్లా,ప్రభుత్వ సిటీ కళాశాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా హోలీ వేడుకలు జరిగాయి. విద్యార్థులు రంగులు చల్లుకుని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఠి జిల్లా కన్వీనర్ సభావట్ కళ్యాణ్, సిటీ కళాశాల అధ్యక్షుడు సజన్,నగర కార్యదర్శి రాహుల్, సౌశిక్,కళాశాల కార్యదర్శి జితేందర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ దేవాలయ వార్షికోత్సవం

జీడిమెట్ల, మార్చి 26, ప్రభాతవార్త: 125 గాజులరామారం డివిజన్ మెట్కాని గూడ రాజీవ్ గాంధీ నగర్‌లోని బంగారు మైసమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, చిన్నచౌదరి, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ ఆలయం హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

అల్వాల్, మార్చి 26 ప్రభాతవార్త: దేవుని అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం హుండీ లెక్కింపు మంగళవారం జరిగింది. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ముధుబాబు పర్యవేక్షణలో 50 రోజులకు గాను సుమారు 1.64వేలు రూపాయలు ఆదాయం లభించింది. భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఇన్‌స్పెక్టర్ మధుబాబు తెలిపారు. స్వామి వారి నిత్య కైంకర్యాలు యదావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశపారంపర్య సభ్యుడు రాజా సంజయ్ గోపాల్ సైయించార్, ఇఒ వీరేశం భక్తులు సురేందర్ రెడ్డి, రాంచందర్ రావు, శివరామ క్రిష్ణ, రామారావు, వసంత, నిర్మల, కవిత, రోహిణి, లావణ్య అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు

మొదటి పేజీ తరువాయి..



ప్రభుత్వ స్థలంలో వెలసిన నిర్మాణాలు

కార్పొరేటర్ భర్త నుండి కాసుల పరంపర కొనసాగుతుండడంతోనే కబ్జాలపై అధికారగణం మౌనం వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ యంత్రాంగం స్పందించకుంటే ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తామంటూ స్థానికులు పేర్కొంటున్నారు.

**తుర్క చెరువును కబలించేందుకు కుట్ర..** సర్వేనంబర్ 346లోని ప్రభుత్వ స్థలంను ఆనుకొనే తుర్క చెరువు ఉంది. చెరువును కబలించేందుకు పలువురు కుట్రకు తెరలేపారు. ప్రభుత్వ స్థలం ఆక్రమణలతో మొదలు పెట్టిన కబ్జారాయుళ్ళు మెల్లగా చెరువును చెరబట్టేందుకు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లలోకి ప్రవేశించే యోచనలో ఉన్నారు. ఇప్పటికే చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లోని పలు ప్రాంతాల్లో మట్టిని నింపారు. ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు అడ్డుకోకపోతే చెరువును కబలించడం ఖాయమని పర్యావరణ పరిరక్షకులు పేర్కొంటున్నారు.

**ఆక్రమణలను ఉపేక్షించేది లేదు: గిర్దావర్**

సర్వేనంబర్ 346లోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై మండల గిర్దావర్‌ను వివరణ కోరగా ఆయన స్పందిస్తూ ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. 346లో సందర్శిస్తా మన్నారు. ఆక్రమణలు జరిగినట్లు గుర్తిస్తే తక్షణమే చర్యలు చేపడుతామన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మహిళలు



మహిళలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 26, ప్రభాతవార్త: కూకట్‌పల్లి నియోజకవర్గంలో కెపిహెచ్‌బికి చెందిన ఎస్‌ఎల్‌ఎఫ్ లీడర్ సుందరి తన అనుచరులు 30మందితో కాంగ్రెస్ నాయకురాలు రజిత ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాలానగర్ పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి స్వాగతం పలుకుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మల్కాజగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉస్మానియా, తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్జీఓ అసొసియేషన్ అధ్యక్షుడు బి.జ్ఞానేశ్వర్‌ను సత్కరించిన దృశ్యం

## భారీ మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలి: మంత్రి తుమ్మల



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

దుండిగల్, మార్చి 26 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహాదూర్‌పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్‌హాల్లో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మల్కాజిగిరి ఎంపి అభ్యర్థిగా బరిలో ఉన్న పట్నం సునీతామహేందర్‌రెడ్డికి భారీ మెజార్టీతో విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జీ హన్మంత్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు భూపతిరెడ్డి, జోత్స్నశివారెడ్డి, పున్నారెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం.ప్రతాప్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, ఎ, బి బ్లాక్‌ల అధ్యక్షులు, యువజన, మైనార్టీ, ఐఎన్‌టియుసి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఏరావత్రి అనీల్‌కుమార్‌కు సన్మానం



మెహిదీపట్నం, మార్చి 26, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఏరావత్రి అనీల్‌కుమార్‌ను తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆయనను నాయణగూడలోని పద్మశాలి భవన్‌లో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆయనకు శాలువాను కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అబంటి శ్రీనివాస్ మాట్లాడుతూ..పద్మశాలీల అభివృద్ధి కోసం కులబంధవులంతా ముందుకు రావాలని కోరారు. ఐఖ్యమత్యంగా ఉంటేనే పద్మశాలీల హక్కులను సాధించుకోవడంతో పాటు రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తామన్నారు. ఆయనకు అభినందనలు తెలిపిన వారిలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గౌతమ్, నాయకులు సంపత్, బండారు శ్రీనివాస్‌లు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి**



కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 26, ప్రభాతవార్త: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం బస్తీలోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలో గల కమిటీ హాల్లో జిహెచ్‌ఎంసి పారిశుద్య కార్మికుల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీలోని ప్రతి ఒక్కరూ ఇంట్లో నిత్యం పేరుకుపోయే చెత్తాచెదారాన్ని రోజు ఇంటి ముందుకు వచ్చే జిహెచ్‌ఎంసి చెత్త రిక్షాల్లో వేయాలన్నారు. ప్రతి ఒక్కరు దీనిని దృష్టిలో పెట్టుకుని నిత్యం పేరుకుపోయే చెత్తను చెత్త రిక్షాల్లో మాత్రమే వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బస్తి ప్రధాన కార్యదర్శి భగవంతరెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, పాపిరెడ్డి నగర్ ఎస్‌ఐఎఫ్ అధ్యక్షురాలు వి.శోభారాణి, నల్ల పోచమ్మ ఎస్‌ఐఎఫ్ అధ్యక్షురాలు టి.పద్మ, జై హనుమాన్ ఎస్‌ఐఎఫ్ అధ్యక్షురాలు రేణుక, స్వాతి, శానిటేషన్ ఎస్ఎఫ్ఐ రాములు,లోకేష్, నరసింహా తదితరలు పాల్గొన్నారు.

## నాటకరంగానికి జవసత్వాలు ప్రోత్సాహం రసరంజని

**ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**



పాండవోద్యోగం పద్యనాటకంలోని దృశ్యం

రవీంద్రభారతి, మార్చి 26 ప్రభాతవార్త : తెలుగు నాటకరంగానికి జవసత్వాలుని ంపి, ప్రోద్బలం, ప్రోత్సాహం అందిస్తున్న ఏకైకసంస్థ 31ఏళ్ల రసరంజని, తెలుగునాట ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సాంస్కృతికరంగం విరాజిల్లుతుందంటే అందుకు ముఖ్యకారణం కేవలం డా. కె.వి.రమణాచారి అని తెలంగాణ శాసనసభ తొలిసభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూ దనాచారి అన్నారు. నాటకప్రియుడనైన తనకు అద్భుత పద్యనాటకం పాండవోద్యోగం చూసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. రసరంజని 31వ వార్షికోత్సవం, ప్రపంచ రంగస్థల దినోత్సవాలను పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నిన్నటినుండి 3రోజులపాటు ప్రతీరోజూ 6.30గంటలకు ప్రారంభమవుతున్న రసరంజని నాటకోత్సవాలలో రెండవరోజు మంగళవారం కేంద్ర సమాచారశాఖ పూర్వ కమిషనర్, డీన్‌ఆఫ్ లా మహేంద్ర యూనివర్సిటీ మాడభూషి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధుసూదనాచారి, సంస్థ అధ్యక్షుడు విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు డా. ఓలేటి పార్వ తీశం, మాడభూషి దివాకర్‌బాబు తదితరులతో కలిసి పాల్గొని ప్రసంగించారు. తిరుపతి వేంకటకవుల రచన, పద్మభూషణ్ ఎ.ఆర్.కృష్ణ సుప్రసిద్ధ పౌరాణిక నాటకం పాండ వోద్యోగం (శ్రీకృష్ణరాయబారం) నాటకాన్ని తనదైనశైలి దర్శకత్వంలో రాయబార మూలం కురుక్షేత్రమని, కురుక్షేత్రమంటే యుద్ధమని, యుద్ధము వినాశకారియని సరికొత్తగా ప్రయోగం చేసి చూపించిన పద్యనాటకాన్ని గుమ్మడి గోపాలకృష్ణ ఈరోజు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం డిజిటల్ ప్లేలో రసరం జని, హైదరాబాద్ వారి సమర్పణలో ప్రదర్శించి వీక్షకుల కళ్లు మిరిమిట్లుగొల్పి ఎంతగానో ఆకట్టుకొని ప్రశంసలు అందుకున్నారు.

# చెడు వ్యసనాలకు అలవాటై.. చోరీలు

## 6.65లక్షల విలువగల 17 బైకులను దొంగిలించిన ముగ్గురు నిందితుల అరెస్టు



నిందితులు వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ జి.హానుమంతరావు, జీడిమెట్ల సిఐ శ్రీనివాసరావు, డిఐ విజయ్‌నాయక్, ఎస్ఐ దార్మియా రాథోడ్ పోలీసు సిబ్బంది

కుత్బుల్లాపూర్, మార్చి 26 ప్రభాతవార్త: కల్లు కాంపౌండ్‌లో పరిచయం స్నేహితులుగా చేసింది వారిని. సుమారు ఆరు లక్షల 65వేల విలువగల మొత్తం 17బైకులను దొంగిలించేలా చేసి కటకటాల పాలైన ముగ్గురు యువకుల ఉదంతం ఇది. బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ జి.హనుమంతరావు, జీడిమెట్ల సర్కిల్‌ఇ న్‌స్పెక్టర్ శ్రీనివాసరావులు మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. షాపూర్‌నగర్ కల్లుకాంపౌండ్‌లో కలిసిన గోగుల దేవ సహాయం(27), రెడ్డిరమేష్(27) చెడు వ్యసరాలకు బానిసలై బైకుదొంగలుగా మారారు. వీరు దొంగిలిచిన బైకులను తాకట్టు పెట్టేందుకు గాను బైకు మెకానిక్ అయిన మన్నెరాజుని జతచేసుకుని ముగ్గురు దొంగతనాలకు పాల్పడసాగారు. వీరు ఒక సంవత్సరకాలంలోనే జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఎనమిది బైకులు, సూరారం పరిధిలో నాలుగు బైకులు, జగద్గిరిగుట్ట, నర్సాపూర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, మేడ్చెల్ తదితర ప్రాంతాలలో రద్దీ ఎక్కువగా వుండే ప్రాంతాలలో పార్కుచేసి ఉన్న ప్రాంతాలలో బైకులను దొంగిలించి వాటిని తాకట్టు పెట్టి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారు. బైకుల దొంగతనాలపై ప్రత్యేకనిఘా పెట్టిన పోలీసు లకు ఎలాంటి పత్రాలు లేకుండా వెళుతున్న వీరిని ఆపితనిఖీ చేయడంతోపాటు విచారించడంతో అసలువిషయం బట్టబయలైంది. దీనితో ముగ్గురు దొంగలను అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. బైకు దొంగలను పట్టుకోవడంలో ప్రత్యేకశ్రద్ధ కనబర్చిన జీడిమెట్ల డిటెక్ట్వు ఐన్‌స్పెక్టర్ విజయ్‌నాయక్, సబ్‌ఇన్‌స్పెక్టర్ ధార్మియ రాథోడ్ క్రైమ్ పార్టీ సిబ్బంది డి.రాజశేఖర్, టి.లక్ష్మణ్, కె.ప్రభాకర్, రవినాయక్‌లను బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హనుమంతరావు అభినందించారు.

## భర్తకు తెలియకుండా భార్య అప్పు చేసిందని కత్తితో దాడి

మొదటి పేజీ తరువాయి..

షాపును నడిపిస్తుంది. ఈ క్రమంలో భర్త పెద్దబ్బాయికి తెలియకుండా ఇందిర పలురకాల ఫోన్ యాప్‌ల ద్వారా సుమారు 4లక్షల వరకు అప్పు చేసింది. ఈ విషయం భర్త పెద్దబ్బాయికి తెలియడంతో మందలించాడు. ఇదే విషయంపై మరోసారి భార్య భర్తలకు ఇద్దరికి గొడవ జరగగా కోపం ఎక్కువ అవ్వడంతో భర్త పెద్దబ్బాయి చికెన్ షాపులోని కోత కత్తితో భార్య ఇందిరపై దాడి చేయగా తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే 108కు ఫోన్ చేయడంతో సిబ్బంది గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పెద్దబ్బాయిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడికి యత్నించిన నిందితుడికి ఐదేళ్ల జైలు

మొదటి పేజీ తరువాయి..

జాబ్‌లో చేరింది. అదేనెల 7న అదే సంస్థలో మేనేజర్‌గా పనిచేసే సురేష్ అనే వ్యక్తి ఓ బాలికకు కంప్యూటర్‌పై శిక్షణ ఇస్తున్నట్లు నటిస్తూ ప్రైవేట్ పార్ట్స్ పట్టుకోవడంతో పాటు లైంగిక దాడికి యత్నించాడు. ఆ బాలిక ఇంటికి వెళ్లి తల్లితండ్రులకు విషయం చెప్పింది. వారి ఫిర్యాదు మేరకు గోపాలపురం పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అప్పటి ఇన్స్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించడంతో నాంపల్లి 12వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు 5 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ. 12వేలు జరిమాన విధించింది. జరిమాన చెల్లించని పక్షంలో మరో ఆరు నెలల జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుంది.

## నాయిబ్రాహ్మణుల వృత్తిపై చట్టబద్ధత కల్పించాలి

**నాయిబ్రాహ్మణ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ**

హైదరాబాద్ మార్చి 26 ప్రభాతవార్త: రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నాయిబ్రాహ్మణుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ డిమాండ్ చేశారు. తమ వృత్తిని తామే చేసుకునే విధంగా వృత్తిపై చట్టబద్ధత కల్పించాలని విజ్ఞప్తిచేశారు. ఈ సమాజంలో నాయిబ్రాహ్మణుల పాత్ర ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని, మనిషి పుట్టుక నుంచి చనిపోయేంతవరకు మానవుని, సమాజంతో మమేకమైన ఏకైక కులం మంగలి కులం అని,ప్రపంచానికి శస్త్రచికిత్సల వైద్యాన్ని, సంగీతాన్ని పరిచయం చేసిందే నాయిబ్రాహ్మణుడేనని, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామిని సుప్రభాత వేలకాలంలో కాక వెలుగులతో స్వామివారి ద్వారాన్ని తీసేవాడు నాయిబ్రాహ్మణుడేనని, కాని ఈవర్గాల బతుకుల్లో వెలుగులేవని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నాయిబ్రాహ్మణుల పాత్ర వెలకట్టలేనిదని, ప్రతి ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర ఈవర్గాలకు ఉందని, రాష్ట్ర ఏర్పడిన 10 సంవత్సరాల కాలంలో ఎన్నో ఆశలతో ఆకాంక్షలతో గత ప్రభుత్వం నాయిబ్రాహ్మణులను నిర్లక్ష్యం చేసిందని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## కసిగా పని చేద్దాం.. కాసానిని గెలిపించుకుందాం

మొదటి పేజీ తరువాయి..

ఉవ్విళ్లూరుతున్నారన్నారు. బిఆర్ఎస్ హయాంలో 24.గంటల కరెంటు సరఫరా ఉండేదని, ఇప్పుడు గంటల తరబడి రాజధాని హైదరాబాద్‌లోనే కరెంటు కట్ అవుతుందన్నారు. కేసీఆర్ సంక్షేమ పతకాలను గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ మనం పుంజుకోవడం ఖాయంగా కనిపిస్తుందన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీలు మారే వారికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెబుదామని కార్యకర్తలకు తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో ఒక్క నిమిషం కూడా కరెంటు పోయేది కాదని, కాంగ్రెస్ వచ్చింది మళ్లీ కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. కాసానిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యాదయ్య, ఎమ్మెల్సీలు వాణిదేవి, మల్లేషం, దయానంద్‌గుప్త, సీనియర్ నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, రామేశ్వరం నర్సిహ్మా, కొండకల్ల రామకృష్ణారెడ్డి, నార్సింగి చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్ ముదిరాజ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్త, చంద్రారెడ్డి, పత్తి శ్రీకాంత్, ఉషారాణి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాల కోసం శిక్షణ

యూసుఫ్‌గూడ, మార్చి 26, ప్రభాతవార్త : నిమ్స్‌మే స్కిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రామ్‌ల కోసం వాలెడిక్టరీ కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఎమ్ఎస్ఎమ్‌యి(నిమ్స్‌మే), ఎమ్ఎస్ఎమ్‌యి మంత్రిత్వ శాఖ, గవర్నమెంటు ఇండియా ఏటిఐ పథకం క్రింద నైపుణ్యం అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ సర్టిఫికేట్ పంపిణీని నిర్వహించారు.ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.గ్లోరి స్వరూప అధ్యక్షత వహించారు. కోఆర్డినేటర్లు,నిమ్స్‌మే సిబ్బంది ప్రెస్, మీడియా కూడా పాల్గొన్నారు. వి.స్వప్న అసోసియేషన్ ఫ్యాకల్టీ సభ్యురాలు ఘనస్వాగతం పలికారు.ఏటిఐ పథకం క్రింద నిర్వహించబడుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల యొక్క అవలోకనాన్ని అందించారు. డాక్టర్ ఎస్.గ్లోరీ స్వరూప డిజి నిమ్స్మే యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో నైపుణ్య శిక్షణల ప్రాముఖ్యతను తెలియజేశారు. నిరంతర అభ్యాసం మరియు నైపుణ్యం పెంపుదల యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. పాల్గొనేవారు తమ అనుభవాలను, శిక్షణ సమయంలో పొందిన అంతర్దృష్టులను పంచుకున్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ప్రభావం, ప్రభావాన్ని ప్రదర్శించారు. ఇందులో పాల్గొన్న వారందరికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. యుఎస్‌డిపి ట్రైనీలు తమ ఉత్పత్తులను స్టాల్స్లో ప్రదర్శించారు. వారి కొత్త నైపుణ్యాలు, సృజనాత్మకతను హైలైట్ చేశారు. అదనంగా ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులు వారి ప్రతిభను, విజయాలను ప్రదర్శిస్తూ ర్యాంప్ వాక్ నిర్వహించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్‌ల విజయానికి వారి సహకారం,మద్దతు కోసం అతిథులు, స్టూడెంట్స్, శిక్షకులు, కోఆర్డినేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు కృషి చేయాలి

**నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి**



కోకాపేట్‌లో నెల రోజుల వంటల కోర్సును పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నార్సింగి మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

నార్సింగి, మార్చి 26 ప్రభాతవార్త : మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు కృషి చేయాలని నార్సింగి మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కోకాపేట్‌లోని డ్వాక్రా భవనంలో గత నెల రోజులుగా నిరుపేద మహిళలకు జిఎమ్మార్ వరలక్ష్మీ ఫౌండేషన్, సయోధ్య హోం ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వంటలపై ఉచిత శిక్షణ ఇచ్చారు. వీరికి మంగళవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ వేడుకకు కౌన్సిలర్ జి.శివారెడ్డితో కలిసి కమీషనర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద మహిళలకు ఉచితంగా వంటలను నేర్పించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను అభినందిస్తున్నామన్నారు. ఇలాంటి కోర్సుల వలన నిరుపేద మహిళలు హోటళ్లలో పని చేసి ఉపాధి పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సెక్షన్, జిఎమ్మార్ ఫౌండేషన్ అధికారి సాయి శ్రీనివాస్, సయోధ్య కార్యదర్శి మృధుల వేముల పాటి, మహిళలు పాల్గొన్నారు.


**వార్త CLASSIFIEDS** (VAARTHA CLASSIFIEDS)

**CHANGE OF NAME**

★ I, KAJAL PARAK D/O. VINOD KUMAR JAIN, R/O 3-6-434/A/5, NEW NO 27, FLAT NO. 501, PARAK HERITAGE, HIMAYATNAGAR, HYDERABAD - 500029, CHANGED MY NAME AS KAJAL JAIN

(Ro.No. 2626)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**PUBLIC NOTICE**
**DOCUMENT MISSING**

Notice hereby giving that the property being vacated land bearing plot No. 28, in Nature Park, admeasuring 205 Sq.yards, in Survey No. 41 and 42, situated at Malkaram village, Shamshabad (M), Ranga Reddy Dist. The said plot belong to my client by Name Smt Karumuri Radha Lakshmi, w/o, K. Prakash Reddy, age about 44 years, Occ: House wife, R/o. H.No. 2-119, PalaKendram Street, Veerapaneni Gudem, Gannavaram (M), Krishna Dist, same was purchased under sale deed dated 25th Jan 2010, vide register Document No. 190 of 2010, at the SRO, Shamshabad. That on 11th November 2023 at about 1.00pm, while my client was travelling on vehicle near at Suryarao Pet, Vijayawada, unfortunately the above said original Sale Deed was fell down from her vehicle and there was not trace, even though search a lot and Immediately she has given complaint to the SHO SuryaRao pet, they issued certificate of missing of Document Dated 21th November 2023, vide Application No. MLD012300380023. If any body is in possession of the original document relating to the said property, requesting to hand over the same to the said below address.

All persons are hereby informing to put in their claims or interest of objection about the said above referred document with in a period of fifteen days along with the sufficient evidence from appearance of this Notice.

Sd/-. M. HANUMANTHA RAO.
B.Com, LL.M. ADVOCATE.
FLAT NO.302, NALINI KUTEER APTS, ROAD NO.10, ALAKAPURI, SAROORNAGAR, R.R.DIST. 500102 ,
CELL. 9393002310.

**IN THE COURT OF THE HON'BLE V ADDL.DISTRICT JUDGE, R.R.DISTRICT. AT L.B.NAGAR.**
**O.S.No. 1456 of 2018**

BETWEEN
M/s. PIRAMAL ENTERPRISES LIMITED
Represented by its Power of Attorney Holder
i.e., Surya Prakasa Rao Cheruku
.....Plaintiff
And
M/s.Balaji Distributors
Represented by its Proprietor,
Mahaveer Agarwal,
....Defendant
To,
M/s.Balaji Distributors
Represented by its Proprietor,
Mahaveer Agarwal,
D.No:-10-1-101/10, 1st floor,
Lingojiguda, Saroornagar,
R.R.District - 500 036.

Please take notice that the above said suit is filed by the Plaintiff for recovery of amount of Rs. 18,74,197/- alongwith interest from you and the above suit is posted on 04-04-2024 for your appearance before the above Hon'ble court, and if fails to appear before the said Hon'ble court on 04-04-2024 at 10.30am, then the matter will be decided as per law.

M.ATISH
Advocate
OFFICE ADDRESS:-ROOM NO.104, 1ST FLOOR,H.NO:-1-5-734, VIJAYA VIHAR, BESIDE KRISHNAVENI TALENT SCHOOL, NEW MARUTHI NAGAR, KOTHAPET, HYD- 035.
Mail Id:-Lawyeratish@gmail.com:
Mobile:-9885483308.

**IN THE COURT OF THE HON'BLE II ADDL.CHIEF JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD**
**E.P.No. 45 of 2018**
**IN**
**Dispute.No.433 OF 2013**

Between:-
M/s.Margadarsi Chit Fund P Limited
...Decree Holder
AND
Mr.B.Srikanth Reddy & Others.,
...Judgment Debtors
To,
JDR.No.03:- Mr.Syed Aslam, S/o. Syed Anwar, R/o. H.No.12-5-108, Bharath Nagar Colony, Moosapet, R.R.Dist. (Property Situated at Hyderabad.)

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P., the below mentioned property is brought for Sale to realize the Decree Debt of Rs.30,44,035/- Auction is going to be held on 15.04.2024 at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SCHEDULE OF PROPERTY BELONGING TO JDR.No.3 MR.SYED ASLAM, REGISTERED VIDE SALE DEED N0.1535/1998, DTD: 18.08.1998, SUB-REGISTRAR OFFICE:CHIKKADPALLY.

All that the House bearing Municipal No.1-4-523/7, admeasuring 40.00 Sq.Yds equivalent to 33.44 Sq.Mtrs, Situated at Bholakpur, Musheerabad, Hyderabad. Registered under the S.R.0. Chikkadpally, Hyderabad bounded as follows:-
North : Neighbour's, East : Neighbour's, South : 30' Feet Wide Road,West : House No.1-4-523/6.

The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.

(( BY ORDER OF THE COURT ))
R.CHAKRADHAR, ADVOCATE,
H.No.6-1-295/1, II FLOOR, NEAR N.T.R.STATUE, PADMARAO NAGAR, SECUNDERABAD.

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD**
**O.S.No. 694 of 2024**

Between: -
1. Desham Durgaiah. S/o. late D. Janakiram, Aged about 87 years, Occ: Business,
2. Desham Sudheer S/o. Desham Durgaiah, Aged about 60 years, Occ: Business,
3. Desham Sunil S/o. Desham Durgaiah, Aged about 58 years, Occ: Business,
4. Desham Suresh S/o. Desham Durgaiah, Aged about 57 years, Occ: Private Employee,
5. Desham Sanjay S/o. Desham Durgaiah, Aged about 56 years, Occ: Business,
All are R/o. H.No.2-2-132, Near Gandhi Statue, Amberpet, Hyderabad — 500013
...Plaintiffs
And
1. The Tahsildar, Amberpet, Hyderabad.
2. All concerned ..Defendants

The general public are hereby informed that the above-named plaintiffs filed the above suit for declaration of Legal Heirs of Smt. Desham Shantabai W/o. Desham Durgaiah who expired on 10-06-2020 intestate and the Plaintiff No.1 Sri Desham Durgaiah also passed away on 15.02.2024 which was brought to the notice of the Hon'ble Court, and the same is posted to 12.04.2024 for appearance of objections. If anybody has any objection in the above case make it convenient to appear before the above Hon'ble court at 10.30 am on 12.04.2024 either in person or through an advocate duly instructed by you. If you fail to appear before the Hon'ble court on 12.04.2024 the matter will be adjudicated on merits in your absence.

//BY ORDER OF THE COURT//
PENUGONDA SATYANARAYANA
Advocate
SMR Vinay Harmony County, Flat No.707, Kismatpura Road, Bandlaguda Jagir, Block-2, HYDERABAD-500086
Phone: 9490146876

## ఏరియా ఆసుపత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలి : లచ్చిరెడ్డి


ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడుతూ కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, మార్చి 26 ప్రభాతవార్త :** వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులపట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రసవం నిమిత్తం శేరిగూడనుండి జయ అనే మహిళ సోమవారం ఏరియా ఆసుపత్రికి వచ్చింది. సంబంధిత వైద్యులు, సిబ్బంది జయను పట్టించుకోకుండా ఆయాసం ఎక్కువ ఉందని కోఠి ఆసుపత్రికి వెళ్లమని చెప్పడంతో జయను కుటుంబ సభ్యులు కోఠి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ కూడా వైద్యులు పట్టించుకోకపోవడంతో దిక్కుతోని పరిస్థితుల్లో బిఎన్‌రెడ్డినగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లగా అక్కడి వైద్యులు జయకు ఆపరేషన్ చేయడంతో ఇద్దరు క్షేమంగా ఉన్నారు. కాగా పేదరికంతో ఉన్న జయ కుటుంబం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల మూలంగా ప్రైవేటు ఆసుపరతిలో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**నిర్లక్ష్యం వహించిన ఏరియా ఆసుపత్రి వైద్యులు,**
**సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి..కార్పొరేటర్ లచ్చిరెడ్డి**

విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి మంగళవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి సందర్శించారు. జయ పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యురాలు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కోరారు. పేదరికంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తూ నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని, వైద్యం చేయాల్సి వస్తుందని చిన్న చిన్న సమస్యలు చెప్పి కోఠి, గాంధీ ఆసుపత్రులకు పంపిస్తున్నారని లచ్చిరెడ్డి పేర్కొన్నారు. జయ అనే మహిళపట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యురాలు, సిబ్బంది పట్ల చర్యలు తీసుకోకపోతే విషయాన్ని ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. ఆసుపత్రిలో సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించడంలేదని ఆరోపించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు సైతం నిర్వహించడంలేదన్నారు.

## మత సామరాస్యానికి ప్రతీక ఇఫ్తార్ వేడుకలు


ఇఫ్తార్ వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 26 ప్రభాతవార్త :** రంజాన్ వేడుకలు మత సామరాస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మల్కాజిగిరి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి రామంతాపూర్ ప్రధాన రహదారిలోని కుతుబ్‌షాహీ మజీదులో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.ముస్తాక్, సీనియర్ నాయకుడు జహంగీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఇఫ్తార్ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు అనందోత్సవాలతో వేడుకలు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సకాలంలో అస్తి పన్నులు చెల్లించకపోతే ఆస్తులు జప్తు : డిసి అంజనేయులు

**ఉప్పల్, మార్చి 26 ప్రభాతవార్త :** ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించని వారి ఆస్తులు జప్తు చేస్తామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ అంజనేయులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ ప్రధాన రహదారిలో అస్తి పన్నులు చెల్లించని మూడు దుకాణాలను సీజ్ చేయించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసి అంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆస్తి పన్నుపై 90 శాతం వడ్డీ మాఫీ చేసిందని, పన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని సూచించారు. చాలా కాలంగా ఆస్తి పన్నులు చెల్లించకుండా ఉన్న దుకాణాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈనెల 31వ తేదిలోగా ఆస్తి పన్నులు చెల్లించాలని ఆయన సూచించారు.

## ట్రాఫిక్ నిభందనలు ఉల్లంఘించిన వారిపై నల్లకుంట ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక నిఘా


ట్రాఫిక్ పై అవగాహణ కల్పిస్తున్న ఎస్సై జయానందం ఇతర సిబ్బంది

**తార్నాక, మార్చి 26 ప్రభాతవార్త:** నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు ట్రాపిక్ నిబందనలు ఉల్లంఘిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అందులో భాగాంగా ఇటీవల వరుసగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ రూల్స్ పాటించని వారిపై చర్యలు తీసుకుంటూ చలాన్లు వేయడంతో పాటు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ముఖ్యంగా తార్నాక, హబ్సిగూడ చౌరస్తా, విధ్యానగర్ తధితర ప్రాంతాల్లో ఇన్స్‌పెక్టర్ రాంబాబు ఆదేశాల మేరకు ఎస్సై.జయానందం తన సిబ్బందితో ప్రధాన కూడళ్లలో నిఘాపెట్టారు. వాహనాలను మైనర్లు నడిపితే వారి పేరెంట్స్‌ను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన వారిపై తీవ్రంగా పరిగణిస్తున్నారు. రూల్స్ పాటించని వారికి అక్కడికక్కడే కౌన్సిలింగ్ ఇస్తూ పంపిస్తున్నారు. రోడ్డు భద్రత మనందరి భాధ్యత అని ఎస్సై జయానంద్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన కలిగిఉండాలని పేర్కొన్నారు. సౌండ్‌పొల్యూషన్, రాంగ్ డ్రైవింగ్, మాడిఫైడ్ సైలెన్సర్ వాహనాలను నడిపిన పలువురికి జరిమానా వేసినట్లు ఎస్సై జయానంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది ఎండి.ఇబ్రాహిం, కె.రమేష్, స్వప్న తధితరులు పాల్గొన్నారు.

## సుందర సమాజ నిర్మాణానికి సుందర కుటుంబ వ్యవస్థ చాలా అవసరం


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అంజనికుమారి, డాక్టర్ గోపాల్ తదితరులు

**మలక్‌పేట, మార్చి 26 ప్రభాతవార్త :** సుందర సమాజ నిర్మాణానికి సుందర కుటుంబ వ్యవస్థ చాలా అవసరమని తెలంగాణ సిఎస్‌సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పివిపి అంజనికుమారి పేర్కొన్నారు. భారత్ వికాస్ పరిషత్ వేదికలో ఏర్పాటుచేసిన విద్వత్ సభలో రచయిత్రి, కవయిత్రి సత్య వీణ రచించిన కథల సంపుటి రామంభజే పుస్తకం, ఆశిష్ సాహిత్య సమాజ సేవా ట్రస్ట్ ఆవిర్భావ లోగోను అంజనీకుమారి, డాక్టర్ గోపాల్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి పునాది కుటుంబమని, ఆ సమాజాన్ని చైతన్యపరిచేది కవులు, కళాకారులు అని సమాజ నిర్మాతలుగా అభివర్ణిస్తారని అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు మానవీయ విలువలను సముపార్జించుకుని సుందర సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలన్నారు. డాక్టర్ సి.నారాయణస్వామి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆలపాటి, సాదనాల స్వామినాయుడు, గంట మనోహర్‌రెడ్డి, దీపక్ న్యాతి, రామరావు ప్రకాష్, రామకృష్ణ, చంద్రమౌళిళ, రాధ, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల్లా పని చేస్తాం : సామిడి గోపాల్‌రెడ్డి


సమావేశంలో సిఎంను కలిసిన సామిడి గోపాల్‌రెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 26 ప్రభాతవార్త:** తెలంగాణ తొలి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న చేవెళ్ళ ఎంపి నియోజకవర్గం నుండి పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించడానికి సైనికుల్లా పని చేస్తామని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లిహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకుల సమావేశానికి ఆయన తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన సిఎం రేవంత్‌రెడ్డిని కలిసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా సిఎం చేసిన దిశా నిర్దేశనం ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. సిఎం నింపిన స్ఫూర్తితో చేవెళ్ళ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించడానికి శాయశక్తులా కృషి చేస్తామని గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మిగతా నియోజకవర్గాల కంటే చేవెళ్ళ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తీసుకురావడానికి పని చేస్తామని తెలిపారు.

## జిల్లెలగూడలో ఘనంగా ప్రారంభమైన పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు


మంటప పూజలు నిర్వహిస్తున్న దంపతులు

**సరూర్‌నగర్, మార్చి 26 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ ప్రధాన రోడ్డులో పునర్నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరుగనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం గోమాత లక్ష్మీ ఆరాధన, యాగశాల ప్రవేశం, శ్రీ లక్ష్మీ గణపతి పూజ నిర్వహించారు. రెండవ రోజు మంగళవారం అగ్ని ప్రతిష్ట జరిపారు. అదే విధంగా కొత్త మధుసూదన్‌రెడ్డి, మల్లెల నరేందర్‌రెడ్డి, సప్పిడి జంగారెడ్డి, బొక్క అంజిరెడ్డి, సిద్దాల జగదీశ్, శేఖర్‌రెడ్డి దంపతులు మంటపపూజలు, హోమం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా కీలకమైన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన గురువారం నిర్వహిస్తారు. అదే రోజు అన్నదానం నిర్వహించి ఆ తర్వాత బోనాల ఊరేగింపు ఉత్సవం జరుపుతారు. ఈ సందర్భంగా జరిగే విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆలయ కమిటీ నాయకులు తెలిపారు.

## యాప్రాల్‌లో అక్రమంగా వెలసిన షెడ్డును కూల్చివేసిన రెవెన్యూ అధికారులు..



అక్రమంగా వెలసిన షెడ్డును తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది..

**నేరెడ్‌మెట్, మార్చి 26 ప్రభాతవార్త :** నేరెడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ ధారా ఎన్‌క్లేవ్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన క్లబాలజీ స్పోర్ట్స్ టెన్నిస్ కోర్టును మంగళవారం రెవెన్యూ అధికారులు జెసిబితో కూల్చివేసారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మల్కాజిగిరి రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూముల రక్షణకు తాము ఎల్లప్పుడు అడ్డుగా ఉంటామన్నారు. ఈ కార ్యక్రమంతో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైశ్యుల సంక్షేమం, అభివృద్ధికి కృషి : సుజాత


చైర్మన్ కల్వ సుజాతను సన్మానిస్తున్న కాచంన సత్యనారాయణ

**సైదాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:** వైశ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త అన్నారు. కల్వ సుజాత గుప్త వైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో సుజాతను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు నాన్చి కూడా వైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయలేదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులలో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. కాచంనమాట్లాడుతూ వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయమని, అదేవిధంగా వైశ్య కమిషన్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాచం సుష్మ గుప్త, కల్వ శంకర్, వైశ్య వికాస వేదిక ప్రధాన కార్యదర్శి నంగునూరు రమేష్, రామ్ నరేష్, శ్రీనివాస్, కొత్త రవి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్ ఉదయ్ నగర్, ఎంఆర్ఆర్ కాలనీ, పద్మనగర్, సూర్యనగర్‌లలో ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంగళవారం పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శివారెడ్డి గార్డెన్ వెనుక అసంపూర్తిగా ఉన్న ఎస్ఎన్‌డిపి పనులు పూర్తి చేయాలని కాలనీవాసులు కోరడంతో వెంటనే ఎమ్మెల్యే అధికారులకు ఫోన్‌చేసి రెండు మూడు రోజుల్లో మిగిలిన పనులు పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తి అయిన తర్వాత కాలనీవాసుల కోరిక మేరకు పార్కును కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన చోట నూతన రోడ్ల నిర్మాణం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సుంకోజు కృష్ణమాచారి, ఒరుగంటి వెంకటేష్, డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి, మహిళ విభాగం అధ్యక్షురాలు రోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని తొలగించవద్దు... పక్కనే చిన్నగా నిర్మించేందుకు సమయం ఇవ్వాలి


కాలనీవాసులు, ఆలయ ప్రతినిధులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

**హయత్‌నగర్, మార్చి 26 ప్రభాతవార్త:** జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా లెక్చరర్స్ కాలనీ సమీపంలో రోడ్డుపక్కనే ఉన్న పోచమ్మ ఆలయాన్ని పక్కనే చిన్నగా పునర్ నిర్మించడానికి కొంత సమయం ఇవ్వాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తిచేయడంలో భాగంగా ఆలయాన్ని తొలగించాలని చూస్తున్నారన్న సమాచారంతో మంగళవారం కార్పొరేటర్ అక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, లెక్చరర్స్‌కాలనీ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులతో ఆయన చర్చించారు. అనంతరం ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడారు. వాహనదారులు యూటర్న్ తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని, యూటర్న్‌ల వద్ద రోడ్డు సరిగా లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారని అధికారులకు వివరించారు. ఆలయాన్ని చిన్నగా నిర్మించేందుకు సమయం ఇవ్వడంతో పాటు యూటర్న్‌ల వద్ద ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించటం శుభ పరిణామం... కౌన్సిలర్ మాధవి


కాలనీలను శుభ్రపరస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

**తుర్కయంజాల్, మార్చి 26 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించటం మంచి పరిణామని 8వ వార్డు కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, కమిషనర్ సత్యనారాయణరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం 8వ వార్డులో చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి, ఆదేశాలమేరకు 35 మంది పారిశుద్ధ్య సిబ్బందితో, అరుందతి కాలనీ, బృందావన్ కాలనీ, వైట్ ఫీల్డ్, సరిగమ సిటీ పలు కాలనీలలో శుభ్రపరిచారు. రోడ్డుకిరువైపుల ఉన్న పొదలను తొలగించి, జెసిబి సహాయంతో గుంతలను పుడ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. కాలనీ వాసులంతా చెత్తను బయట వేయరాదని, పురపాలక స్వచ్ఛ్ ఆటోకి వేరు వేరు చేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్ పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాగేష్, ఇఇ హరీష్, జవాస్ మధు స్థానిక కాలనీ వాసులు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల మనిషి ధర్మబిక్షానికి ఘన నివాళ్లు


రావినారాయణరెడ్డి కాలనీలో ధర్మబిక్షంకు నివాళ్లర్పిస్తున్న నాయకులు

**హయత్‌నగర్, మార్చి 26 ప్రభాతవార్త:** తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు ధర్మబిక్షం పేదల మనిషిగా వారి పక్షాన నిలబడ్డాడని సీపీఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్రాచారి,ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ధర్మబిక్షం 13వ వర్ధంతిని పురస్కరించుకుని హయత్‌నగర్ మండల కేంద్రంతో పాటు పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి కుంట్లూర్ గ్రామం రావినారాయణరెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవివాహితుడిగా సామాన్య జీవనం గడిపిన ధరబిక్షం నిరంతరం పేదల పక్షాన పోరాడారని గుర్తుచేశారు. రైతుకూలీలతో పాటు విద్యావంతులు, ఉద్యోగులు, మహిళలను ఉద్యమంలోకి తీసుకువచ్చి కమ్యూనిస్టు పార్టీని అగ్రభాగాన నిలబెట్టారని గుర్తుచేశారు. నల్లగొండ జిల్లాలో మొదటిసారి కార్మిక సంఘాన్ని కమ్యూనిస్టు సెల్‌ను స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కమ్యూనిస్టులు ఆయన అడుగుజాడల్లో నడిచి ప్రజా పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాలయాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, సామిడి శేఖర్‌రెడ్డి, సక్రునాయక్, శ్రీదేవి, నర్సింహ, అరుణ పాల్గొన్నారు.



మాజీ ఎంపీ బొమ్మ గాని ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.చందు, సహెదబేగం, ఆరెకంటి రాములు, శ్రీనివాస్, రాజేష్, కొమ్ము రాములు, ప్రమీల, నాగేటి పద్మ, స్రవంతి, నాగమణి, స్వప్న ,అరుణ ,కృపావరం పల్లవి సంపత్ జ్యోతి శ్రీదేవి పాల్గొన్నారు. (ఎల్.బి.నగర్, ప్రభాతవార్త)

## ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి: సబితారెడ్డి


బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి

**ఎల్.బి.నగర్, మార్చి 26 ప్రభాతవార్త :** ఆధ్యాత్మికతను అలవర్చుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురంలోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా, దేవాలయ చైర్మన్ జగిని రమేష్ గుప్తా, నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతారెడ్డి, ఊర్మిళారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్, జగన్, మహేందర్‌రెడ్డి, ఋషి, యాదవరెడ్డి, శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : బలాల


ఎమ్మెల్యే బలాలను సన్మానిస్తున్న షఫీ, శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు

**మలక్‌పేట, మార్చి 26 ప్రభాతవార్త :** ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేట డివిజన్ ఎంఐఎం నాయకుడు సైపుద్దీన్ షఫీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే బలాల ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు షఫీ, శ్రీనివాస్, బాబు సుదర్శన్ తదితరులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సామరస్యాన్ని పెంపొందిస్తాయన్నారు.

## ప్రజాదర్బార్‌లో ప్రజా సమస్యలు వినతి : ఎంపిఆర్


ప్రజా దర్బార్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, మార్చి 26 ప్రభాతవార్త :** ప్రజాదర్బార్‌లో ప్రజా సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజలు, స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు తమ సమస్యలు తన దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. ప్రజా సమస్యలు తక్షణమే సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## సామల రంగారెడ్డి దంపతులకు సన్మానం


రంగారెడ్డి దంపతులను ఆశీర్వదించిన వ్యాప పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామీజీ

**సరూర్‌నగర్, మార్చి 26 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అవిర్భావం తర్వాత మొట్టమొదటి సారిగా హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభల కోసం బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులోని ఎస్‌పిఆర్ కన్వెన్షన్ (ఎ యూనిట్ ఆఫ్ శ్రీ లక్ష్మీ కన్వెన్షన్)ను ఉచితంగా ఇచ్చిన సరూర్‌నగర్ మాజీ ఎంపిపి, కన్వెన్షన్ హాల్ యజమాని సామల రంగారెడ్డి దంపతులను శనివారం రెండవ రోజు జరిగిన సభలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఏర్పేడు శ్రీ వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతి పూజ్యశ్రీ పరిపూర్ణానంద స్వామీజీ సామల దంపతులను సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి శ్రీనివాస్‌తో పాటు ఆర్యవైశ్య ప్రముఖులు, మహాసభ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం సాధ్యం : టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్

**సైదాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:** టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో యాకుత్‌పుర నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోట్ల లడ్డు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి తరలిన మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, మార్చి 26 ప్రభాతవార్త:** జూబ్లిహిల్స్‌లోని సిఎం రేవంత్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన చేవెళ్ళ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి మహేశ్వరం నియోజకవర్గం నుండి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తరలివెళ్ళారు. బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిగిరింత నర్సింహారెడ్డి, యువ నాయకుడు చిగిరింత దయాసాగర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులతో కలిసి ఆమె సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

## మైనార్టీలకు బిఆర్ఎస్ తరపున ఎంపి టికెట్లు కేటాయించాలి : లాయఖ్ అలీ

**మలక్‌పేట, మార్చి 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 17 పార్లమెంట్ సీట్లు ఉన్నాయని వాటిలో కొన్ని ఎంపి సీట్లను బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేయడానికి మైనార్టీలకు అవకాశం కల్పించాలని మలక్‌పేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లాయఖ్ అలీ పేర్కొన్నారు. మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముజీబుద్దీన్‌ను ఆయన కలిసి ఒక ఎంపి సీటును బిఆర్ఎస్ తరపున మైనార్టీలకు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో 85 శాతం మంది మైనార్టీలు బిఆర్ఎస్‌కు ఓటు వేసారన్నారు. బిఆర్ఎస్ పార్టీ సెక్యూలర్ పార్టీ అని పేర్కొన్నారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్, కెటిఆర్‌లు పునరాలోచించాలని ఆయన కోరారు.